# ఉత్తరక్రియలు



జననం: 24.12.1926

## కీ॥శే॥ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి గారు

మరణం: 27.03.2006

మాజీ ఎమ్మెల్యే - కోట

నైనం ఛిన్దన్తి శస్త్రాణి, నైనం దహతి పావకః।
నచైనం క్లేదయ న్త్యాపో, నశోషయతి మారుతః॥
(ఆత్మను ఆయుధాలు నరకలేవు, అగ్ని కాల్చలేదు, నీరు తడప లేదు, గాలి ఎండబెట్టనూలేదు.)

నిరంతరం శ్రమకోర్చి మమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేర్చిన మీరు మమ్మల్ని దుఃఖ సాగరంలో ముంచి తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మాపై మీరు చూపిన ప్రేమానురాగాలు మా హృదయాంతరాలలో పదిల పరుచుకుంటాం.
దివి నుండి మీ ఆశీస్సులు సదా మాకు ఉండాలని కోరుకుంటూ...
మీ ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ.... **అశ్రునయనాలతో...**

కుమారులు : **డా॥ నల్లపరెడ్డి సురేంద్రనాథరెడ్డి**, FRCS (ENT)
**నల్లపరెడ్డి రవీంద్రనాథరెడ్డి**
**నల్లపరెడ్డి హరనాథరెడ్డి**

**పెద్దకర్మ:** తేది 5.4.2006 బుధవారం ఉదయం కోటలోని మా స్వగృహము నందు జరుగును.
కావున బంధుమిత్రులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు తెలియజేయడమైనది.

**సంతాపసభ:** తేది 5.4.2006 బుధవారం సాయంత్రం కోటలో జరుగును.

## జిల్లా వార్తలు

# టీచర్లపైనా అత్యాచారం!

కాలం గడిచే కొద్దీ కావలి జవహర్ భారతి కాలేజీలో జరిగిన కీచకకాండకు సంబంధించిన కొత్త సంగతులు వెలుగు చూస్తున్నాయి. ఇక్కడ జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో బాధితులు విద్యార్థినులే గాక మరో ఇద్దరు అధ్యాపకురాళ్లు కూడా వున్నారన్న సమాచారం బయటపడి లోకం నివ్వెర పోయేలా

### జవహర్ భారతిలో బయటపడ్డ నిజం

చేసింది. ఈ దుర్ఘటన జరిగిన సమయంలో ఇద్దరు అధ్యాపకురాళ్లపై కూడా విద్యార్థులు ఈ దురాగతానికి పాల్పడ్డారు. బాధితురాలైన ఓ అధ్యాపకురాలు వారించడంతో పాటు కొందరు విద్యార్థినులు అడ్డుకోవడంతో వీరిని త్వరగా వదలేసినట్లు తెలుస్తుంది.

తొరువ 7వ పేజీలో

# మాదాల మదిలో ఏముందో?

నేదురుమల్లి జనార్ధనరెడ్డి క్యాబినెట్‌లో గనులు, భూగర్భ వనరుల మంత్రిగా పనిచేసిన ఉదయగిరి నేత మాదాల జానకిరాం రాజకీయ వ్యూహంపై ఇక్కడి రాజకీయ వర్గాల్లో తర్జన భర్జనలు సాగుతున్నాయి. ఇటీవల కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఆయన కొనసాగుతున్నప్పటికీ రాజకీయ జీవితమంతా కాంగ్రెస్ పార్టీతోనే మమేకమై వుంది. అందరిలా కాకుండా జాతీయ స్థాయిలో నేదురుమల్లి, జగదీష్ టైట్లర్ లాంటి నాయకుల సాహచర్యం కూడా ఆయనకు ఎక్కువ. తెలుగుదేశం పార్టీలో మాదాల చురుగ్గా వ్యవహరిస్తున్నా కాంగ్రెస్‌లో లాగా తగినంత స్వేచ్ఛ లేక ఇబ్బంది పడుతుంటారని ఆయన వర్గం వారే తరచూ చెబుతుంటారు. ఈ సందర్భాన్ని పోలుస్తూ మాదాల కూడా అప్పుడప్పుడూ తాను కాంగ్రెస్‌లో వున్నప్పుడు గాంధీభవన్‌కు రొమ్ము విరుచుకొని దర్జాగా వెళ్లే వాడినని, ఎన్టీఆర్ భవన్‌కి మాత్రం శరీరం పక్కకు తిప్పుకొని వెళ్లాల్సి వస్తుందని వ్యాఖ్యానిస్తూ వచ్చారు. ఈ సంగతి ప్రక్కన పెడితే దేశం నేతగా వున్న మాదాల జానకిరాం ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అభివృద్ధి పనులు అదరగొట్టేలా చేస్తున్నాడని, 1989 ఎన్నికల సందర్భంగా ఇప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఉదయగిరికి పిలిచి రక్త తిలకం దిద్ది ప్రజల్లోకి పంపానని

తొరువ 8వ పేజీలో

# ట్రాన్స్‌కో "లోగుట్టు రట్టు"

కావలి ట్రాన్స్‌కోలో జరిగిన అక్రమాలు విజిలెన్స్ విచారణలో బయట పడ్డాయి. గతంలో రూరల్ ఎఇగా పనిచేసిన అధికారి ఎస్టిమేషన్లతో పొంతన లేకుండా అనధికారికంగా, అక్రమంగా లంచాలు తీసుకొని లైన్లు వేయడం బయట పడింది. రొయ్యలగుంటలకు కనెక్షన్లు ఇవ్వడం, బినామీ పేర్లతో కొత్త

### పట్టించుకోని విద్యుత్‌శాఖ

విద్యుత్ లైన్ల నిర్మాణపు కాంట్రాక్టు పనులు చేయడం వంటి అక్రమాలను ట్రాన్స్‌కో విజిలెన్స్ రూరల్ మండలంలో విచారణ చేసి గుర్తించింది. అక్రమ పనులతో ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు ఆరోపణలు వున్న ఎఇపై నిఘా వేయడంలో

తొరువ 8వ పేజీలో

# కలువాయిలో నకిలీ నోట్లు

కలువాయిలో వంద, ఐదు వందల రూపాయల నకిలీ కరెన్సీ నోట్ల చలామణి జోరుగా జరుగుతుంది. చాప కింద నీరులా సాగుతున్న ఈ తంతులో అసలు నోట్లకు ఏ మాత్రం తీసిపోనివిగా వుండడంతో ఈ నకిలీ కరెన్సీ నోట్లు అటు ఇటు చేతులు మారుతూ చివరకు బ్యాంకుల్లో పట్టుబడుతున్నాయి. ఆర్థిక లావాదేవీలు స్పీడుగా జరిగే ప్రావిజన్, వస్త్ర, బ్రాందీ షాపుల్లో ఈ నకిలీ నోట్లు జోరుగా మారుతున్నాయి. ఎప్పుడైనా వీరికి నకిలీ నోట్లని అనుమానం వస్తే పోలీసులకు చెప్పక

తొరువ 8వ పేజీలో

# పూతలేని పొద్దుతిరుగుడు

సింజెంటా 475 అనేది ఓ ప్రొద్దు తిరుగుడు విత్తనాల కంపెనీ. వీరి విత్తనాలు వాడిన రైతుల పొలంలో ప్రొద్దుతిరుగుడు మొక్కలు ఆముదం మొక్కలంత లావులో ఏపుగా పెరగటమే కానీ పువ్వు పూసి గింజ కట్టలేదు. ఈ కారణంగానే మర్రిపాడు మండలం చుంచులూరులో ఈ కంపెనీ విత్తనాలు వాడి సర్వం కోల్పోయిన బాలఅంకయ్య అనే రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా వారికి అందే ఆర్థిక సహాయం వచ్చే ఏర్పాట్లు చేశారు. కానీ మనోధైర్యంతో ఇంకా బ్రతికున్న సింజెంటా కంపెనీ బాధిత రైతులు తమకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి

### మోసపోయిన రైతులు

తేవటం, పత్రికల్లో ఈ విషయం వెలుగులోకి రావటంతో ఆ కంపెనీ కష్టాల్లో పడింది. కొందరు నేతల సారథ్యంలో న్యాయ పోరాటానికి రైతులు సిద్ధపడ్డారు. దాంతో విత్తనాల కంపెనీ తమ యంత్రాంగాన్ని రంగంలోకి దింపి లాబీయింగ్ నడిపారు. చుంచులూరు, కంపసముద్రంలలో రైతు నేతల పాత్రధారులకు లక్ష రూపాయలకు పైగా నగదు నజరానాలిచ్చి వశపరుచుకొన్నారని ప్రతి గ్రామంలోని సామాన్య సింజెంటా బాధిత రైతులు ఆగ్రహోదగ్రులవుతున్నారు. అన్నదాతలుగా అందరూ పూజించే రైతు లోకంలో శవాల మీద చిల్లర ఏరుకొనే ఇలాంటి నేతలు పుట్ట గొడుగుల్లా పుట్టడం బాధాకరం. అధి కారులైనా పట్టించుకొని ఈ సమస్యను చక్కబెట్టాల్సి వుంది.

# ఇది కిరోసిన్ పెట్రోల్

అడిగేవారు లేరనే గుడ్డి ధైర్యమేమో గాని పెట్రోలు, డీజిల్ అమ్మకం డీలర్లు పలుచోట్ల మరీ విచ్చలవిడిగా దుర్మార్గపు ఆదాయానికి తెగబడుతున్నారు. మర్రిపాడు మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీలకు చెందిన రెండు ఏజన్సీలు నడుస్తున్నాయి. వీటిలో మొదటిది బాలారిష్టాలు దాటక సతమతమవుతోంది. ఇదే అదనుగా హెచ్‌పి డీలర్లు పెట్రోలు వాడకందార్ల జేబులు కొల్లగొట్టే ప్రక్రియను నిర్భీతిగా, నిర్లజ్జగా సాగిస్తున్నారు. ఒక

తొరువ 8వ పేజీలో


# పుణ్య సంస్మరణ

మాన్యుడు, మరపురాని నేత

**శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి గారు**

కీర్తిశేషులై ఏప్రిల్ 6వ తేదికి
23 సంవత్సరములు నిండుతాయి.
ఈ సందర్భంగా ఆ పుణ్యమూర్తిని స్మరిస్తూ...
వారి పవిత్రాత్మకు భక్త్యంజలి ఘటిస్తున్నాము.

భార్య : సోమిరెడ్డి హైమావతమ్మ

కుమారుడు :
సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి
మాజీ మంత్రి

కుమార్తెలు :
కట్టంరెడ్డి సంయుక్త
కేతిరెడ్డి ఉష

మనుమలు :
సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి
సోమిరెడ్డి అర్జున్

మరియు కుటుంబ సభ్యులు



స్వర్గీయ శ్రీ సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి

# నెల్లూరు రాజకీయ సూర్యుడు అస్తమించాడు!

నెల్లూరు జిల్లా రాజకీయాలలో ఒక ప్పుడు అసమాన తేజంతో ప్రకాశించిన సూరీడు అస్తమించాడు. నల్లపరెడ్డి చంద్ర శేఖరరెడ్డి గారు నిశ్శబ్దంగా ఈ లోకం వదలి వెళ్లిపోయాడు. 26తేది అర్ధరాత్రి



వేళ ఆయన జీవిత అధ్యాయానికి తెర పడింది. మద్రాసులో, తన కుమారుడి ఇంట ప్రశాంతంగా కన్ను మూశారాయన.

ఎన్సీగా వెనుకటి తరం జిల్లా వాసు లందరికీ సుపరిచితుడైన నల్లపరెడ్డి చంద్ర శేఖరరెడ్డి గారి వయస్సు 80 సంవత్స రాలు. ఆయన రాజకీయ అనుభవం అరవై ఏళ్ల పైమాటే. జిల్లాలో ఒక్క ఆనం సంజీవరెడ్డి గారు తప్ప ఆయనంత రాజ కీయ అనుభవశాలురు ఎవరూ లేరు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు కూడా ఎన్సీతో పోలిస్తే యువకుడి క్రిందే లెక్క.

నలభై ఏళ్లు వెనక్కు వెళ్లి చూస్తే తప్ప నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఘనత ఏమిటో, ఈ జిల్లాపై ఆయన ముద్ర ఏమిటో, నెల్లూరు జిల్లా రాజకీయాలకు ఆయన చేసిన ఉపకారం ఏమిటో అర్థం కాదు. అనాడాయనది ఒక వీరోచిత గాథ. రాజకీయ విజయానికి కొలమానం అను భవించిన పదవులు అని భావిస్తే మాత్రం ఎన్సీ, సాధారణ రాజకీయవాది అవు తాడు. అరవై ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థా నంలో ఆయన అధిరోహించిన పదవీ సోపానం జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవి ఒక్కటే. కానీ జిల్లా రాజకీయ స్వరూపాన్ని మార్చడంలో, ప్రజలపై ముద్ర వేయడంలో ఆయన పాత్రను, కీర్తిని గుణిస్తే మాత్రమే, ఈ జిల్లా రాజకీయ చరిత్రలో ఎన్సీ ఎప్ప టికీ చిరంజీవిగా వుండిపోతాడు.

జిల్లా పరిషత్ అధ్యక్ష పదవి నిర్వ హించిన కాలం, ఎన్సీ జీవితంలోనే కాక, జిల్లా చరిత్రలో కూడా ఒక సువర్ణాధ్యా యం. 1962లో ఆ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారాయన. అప్పట్లో నెల్లూరు జిల్లా రాజకీయం సమస్తం ఎసి సుబ్బారెడ్డి గుప్పిట్లో వుండేది. ఆయన ఏది చెప్తే అదే శాసనం. బిసి కొండయ్య, చెంచురామ నాయుడు వంటి వారు అప్పటికే ఎసికి వ్యతిరేకంగా పనిచేస్తున్నప్పటికీ, వారి స్వరాలు బలహీనం. బెజవాడ గోపాలరెడ్డి గారు కేంద్రంలో మంత్రిగా వున్నా జిల్లాపై పట్టు లేదు. అంతా ఎసి మయంగా వున్న రోజులవి. ఆ ఎసి అభ్యర్థిగానే ఎన్సీ కుర్చీ ఎక్కాడు. అప్పట్లో ఎవరు ఏ పదవి అధిష్టిం చినా ఆనం వారి అభిమతానికి అనుగు ణంగా నడుచుకోవలసిందే తప్ప, స్వతం త్రించి వ్యవహరించడానికి లేదు. చేతు లెత్తడం తప్ప నోరు తెరిచి మాట్లాడడానికి లేదు. కాస్త స్వంత ఆలోచన, ఆదర్శం వంటివి వున్న వారిని అణిచి పారేసేవారు. ఎమ్మెల్యే అయినా, సమితి అధ్యక్షుడైనా చెప్పినప్పుడు చేతులెత్త వలసిందే తప్ప, నోరెత్తి మాట్లాడడానికి లేదు. ఆనం వారిని కాదంటే రాజకీయాలలో పుట్టగతులు లేక పోవడమే కాదు, భూమి మీద నూకలు కూడా చెల్లి పోతాయన్నంత భీతావహ పరిస్థితి వుండేది. కానీ స్వభావకంగా స్వేచ్ఛావర్తనుడైన ఎన్సీ ఆ నియంతృత్వ పోకడలతో ఇమడలేక పోయాడు. మూ డేళ్లు తిరిగేసరికి ఎసి మీద తిరుగుబాటు చేశారాయన. ఆనం వారి రాజకీయ ప్రాభ వానికి చరమాంకం పలికిన తిరుగుబాటు అది. అప్పట్లో పత్రికలు దాన్ని పారిస్ విప్లవంతో పోల్చాయంటే, దాని ప్రాధా న్యత ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

తరువ 7వ పేజీలో

**6౦ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధిరోహించిన పదవీ సోపానం జి.ప.ఛైర్మన్ పదవి ఒక్కటే. కానీ జిల్లా రాజకీయ స్వరూపాన్ని మార్చడంలో, ప్రజలపై ముద్ర వేయడంలో ఆయన పాత్రను, కీర్తిని గుణిస్తే మాత్రం జిల్లా రాజకీయ చరిత్రలో ఎన్సీ చిరంజీవిగా వుండిపోతాడు.**

వ్యయనామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు

నూతన తెలుగు సంవత్సరం ప్రజల జీవితాల్లో
సిరిసంపదలు, సుఖశాంతుల వెలుగు దివ్వెలు
వెలిగించాలని మనసారా కోరుకొంటూ సూళ్లూరుపేట
నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు
సమర్పించుకొంటున్నాము.



నెలవల సుబ్రహ్మణ్యం
శాసనసభ్యులు, సూళ్లూరుపేట



శిరసనంబేటి విజయభాస్కరరెడ్డి
సర్పంచ్: నాయుడుపేట పంచాయతి
ఛైర్మన్: నాయుడుపేట మార్కెటింగ్ సొసైటీ

SONY Xplod MP3 with 2 YEARS WARRANTY
CAR ZONE
EXTRA FITTING SHOW ROOM
Opp: పెట్రోల్ బంకు, కరెంటు ఆఫీసు సెంటర్, దర్గామిట్ట, నెల్లూరు-4.
Ph: 5529991, 2309790, Cell: 94406 91303

పెన్నా సిమెంట్ వారి ఉగాది శుభాకాంక్షలు



పెన్నా సురక్ష
పోర్టులాండ్ స్లాగ్ సిమెంట్
Maruthi Geeta

PENNA CEMENT INDUSTRIES LTD.
ROAD NO. 3, BANJARA HILLS, HYDERABAD- 500 034.
PH : 91-40-23353945, 23353950, 23353952. FAX : 91-40-23353951
E.mail : marketing@pennacements.com
www.pennacements.com

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.